# ఐలమ్మ.. ఐకాన్..!

'ఐకాన్' అంటే.. ప్రతీక, చిహ్నం.
ఐలమ్మ.. ముమ్మాటికీ ఓ ఐకాన్..!

దోపిడీ, దౌర్జన్యం, అన్యాయం, అక్రమం.. ఇలా అన్నీ కలిసి
ఓ దుష్ట శక్తిగా మీది మీదికి దూసుకొచ్చినప్పుడు,
అంతు చూస్తానంటూ ఘీంకారాలు చేస్తున్నప్పుడు,
తన పంట చేనులో ఒంటరిగా ఉన్న ఆమె అదరలేదు-బెదరలేదు.
ఆ దుష్ట మూకకు ఎదురునిలిచి,
పదునెక్కిన కొడవలిని పైకెత్తి.. 'ఎవడొస్తాడో రండిరా..' అంటూ,
ఆడ పులిలా గాండ్రిస్తూ.. ముచ్చెమటలు పట్టించింది..!!
ఆమెలోని తెగువ, ఆమెలోని ధైర్యం..
యావత్ తెలంగాణ ప్రజలను ఉత్తేజపరిచింది..
ఆవేశాన్ని నింపింది.. రక్తాన్ని మరిగించింది,
వారిని నిప్ప కణికల్లా మార్చింది..
'నిజాం'ను నిలువెల్లా దహించివేసింది..!!
ఆ వీర వనితనే.. చాకలి ఐలమ్మ..!!!

'దోపిడీలు, దౌర్జన్యాలు.. ఇకపై చెల్లవు..
అన్యాయాలు, అక్రమాలు.. ఇకపై సాగవు..
అఘాయిత్యాలు, అణచివేతలు.. ఇకపై సహించబోము..!'

ఇది, ఐలమ్మ పిలుపు..!
ఇది, ఐలమ్మ స్ఫూర్తి..!!
అందుకే, తెలంగాణకు ఆమె ఇప్పటికీ-ఎప్పటికీ ఓ ఐకాన్..!!!


కొత్తగూడెం: చాకలి ఐలమ్మకు నివాళి అర్పిస్తున్న కలెక్టర్


ఇల్లెందు రూరల్: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య..


అన్నపురెడ్డిపల్లి: తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్


టేకులపల్లి: తహసీల్దార్ నాగభవాని..

భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): నైజాం కాలంలో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచి, నాటి పీడిత ప్రజలకు చైతన్య దివిటీగా మారిన చాకలి ఐలమ్మ.. యావత్ తెలంగాణకు ఎప్పటికీ స్ఫూర్తిప్రదాతగా నిలుస్తారని కలెక్టర్ జితేష్ వి పాటిల్ నివాళి అర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం అధికారికంగా జరిగింది. ఆమె చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. తన కష్టార్జితమైన పంటను దోచుకునేందుకు వచ్చిన భూస్వామి మనుషులపై ఆమె ఒంటరిగా ఎదుర్కోవడాన్ని, అది తెలుసుకున్న ప్రజలు చైతన్యవంతులుగా మారడాన్ని, దోపిడీకి-పీడనకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించడాన్ని వివరించారు. ఐలమ్మ పోరాటం.. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ నిలుస్తుందని, తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. 'తెలంగాణకు ఆమె ఒక ప్రతీక' అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి రుక్మిణి, మైనింగ్ అధికారి అర్జున్, ఏవో గన్యా తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఐలమ్మకు అదనపు ఎస్పీ(ఆపరేషన్స్) పరితోష్ పంకజ్, పోలీస్ అధికారులు నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లావ్యాప్తంగా అధికారులు తమ కార్యాలయాల్లో నిర్వహించారు. వివిధ పార్టీలు/సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు.


కొత్తగూడెం క్రైం: నివాళి అర్పిస్తున్న అదనపు ఎస్పీ పరితోష్ పంకజ్


కొత్తగూడెం అర్బన్: ఐలమ్మ ధీరత్వాన్ని వివరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి


సారపాక: ఎంపీడీవో జమలారెడ్డి..


కొత్తగూడెం టౌన్: ఎంపీడీవో భారతి..


పాల్వంచ రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో..


సారపాక: కరకగూడెంలో అధికారుల నివాళి..

## బతుకమ్మ ఘాట్ స్థలం స్వాధీనం


ఆక్రమిత స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

గుండాల, సెప్టెంబర్ 10: బఫర్ జోన్, కుంటలు, చెరువుల శిఖం భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని గుండాల తహసీల్దార్ ఇమ్మాన్యూల్ హెచ్చరించారు. స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద ఆక్రమణకు గురైన చెరువు భూమిని మంగళవారం స్వాధీనపర్చుకున్నారు. చెరువుకు వెళ్లే రహదారిని స్వాధీనపర్చుకుని హద్దులు ఏర్పాటు చేశారు. సీఐ రవీందర్, ఎస్‌ఐ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సాయం


దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆదిత్య ఓం

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 10: దుమ్ముగూడెం గ్రామంలోని వరద బాధితులకు, నిరుపేదలకు నటుడు ఆదిత్య ఓం (బిగ్ బాస్ ఫేం) బృందం మంగళవారం దుప్పట్లు, బియ్యం, దుస్తులను సినీ డైరెక్టర్ విజయ్ వర్మ ఆధ్వర్యంలో పంపిణీ చేసింది. జాలరిపేటలో దివ్యాంగురాలు కరుణకు వీల్ చైర్ ఇస్తామని హామీ ఇచ్చింది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

**CHANGE OF NAME**
I, **KARLAPATI BHASKAR RAO** (Old Name) R/o. H.No. 1-92, CHERVU BAZAR, CHERVUMADHARAM, NELAKONDAPALLI (M), KMAMMAM DIST - 507169. T.S. Hereby Change my Name as **KARLAPATI BHASKARARAO** (New Name) for all purpose.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# గోదా'వర్రీ'


టేకులపల్లి: వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జి




దుమ్ముగూడెం: తూరుబాక రహదారి వద్దకు చేరిన గోదావరి వరద, దుమ్ముగూడెం: తూరుబాక కల్వర్టు వద్ద గొయ్యి, చర్ల: పగిడివాగు..

పినపాక, సెప్టెంబర్ 10: గోదావరికి పెరుగుతున్న వరద.. ఒకవైపు పరీవాహక ప్రాంత ప్రజలకు, మరోవైపు ప్రభుత్వ అధికార యంత్రాంగానికి గుబులు(వర్రీ) పుట్టిస్తున్నది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద పోటెత్తుతున్నందున పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సూర్యనారాయణ, ఎంపీడీవో రామకృష్ణ కోరా రు. వారు మంగళవారం చింతలబయ్యారం, టీకొత్తగూడెం, రావిగూడెం గ్రామాల్లో పర్యటించారు. అక్కడి ప్రజలను అప్రమత్తం చేశారు. పునరావాస కేంద్రాలకు స్వచ్ఛందంగా వెళ్లాలని కోరారు.

**చర్లలో..**

చర్ల, సెప్టెంబర్ 10: మండలంలో గోదావరి, తాలిపేరు ప్రాజెక్ట్ వద్ద నీటి ప్రవాహం పెరిగింది. కొండవాగులు పొంగుతున్నాయి. తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

**కొట్టుకుపోయిన రాంపురం బ్రిడ్జి**

టేకులపల్లి, సెప్టెంబర్ 10: భారీ వర్షాలు-వరదలతో మండలంలోని ప్రెగళ్లపాడు-హరిజనవాడ మార్గంలో రాళ్ళ వాగుపై నిర్మించిన అండర్ బ్రిడ్జి కొట్టుకుపోయింది. రాకపోకలు నిలిచిపోయాయి.

**ప్రమాదకరంగా తూరుబాక కల్వర్టు గొయ్యి**

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 10: మండలంలోని తూరుబాక ప్రధాన రహదారి పక్కన కల్వర్టుకు ఆనుకుని ఉన్న గొయ్యి ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాలకు కల్వర్టు కుంగిపోవడంతో ఇది ఏర్పడింది. ఇక్కడొక గొయ్యి ఉందన్న విషయం తెలియని వారు, తెలిసినా కూడా ఆదమరిచి ఉన్నట్లయితే ప్రమాదం జరిగినట్లేనని వాహనదారులు భయపడుతున్నారు.

**దుమ్ముగూడెం గోదావరి ఉధృతి**

దుమ్ముగూడెం, సెప్టెంబరు 10: దుమ్ముగూడెం హెడ్ లాకుల వద్ద మంగళవారం సాయంత్రానికి గోదావరి నీటి మట్టం 24 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తోడు, తాలిపేరు గేట్లు ఎత్తడంతో వరద ప్రవాహం మరింత పెరుగుతున్నది. తూరుబాక, బుర్రవేముల, గంగోలు ప్రధాన రహదారుల వద్దకు వరద నీరు చేరుతోంది.




పినపాక: చింతలబయ్యారంలో మాట్లాడుతున్న అధికారులు, చర్ల: ఈతవాగులో, చర్ల: కుర్నపల్లివాగునుంచి సురక్షిత ప్రాంతానికి వస్తున్న ప్రజలు

## వివాహిత ఆత్మహత్య

పినపాక, సెప్టెంబర్ 10: వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ-బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాలు.. ఈ నెల 5న వివాహిత(30) ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు, అదే గ్రామానికి చెందిన ఒకడు లోనికి వచ్చి, ఆమెపై లైంగిక దాడికి యత్నించాడు. అతడిని ఆమె ప్రతిఘటించింది. ఈ క్రమంలోనే, ఆమె పిల్లలు ఇంట్లోకి రావడంతో అతడు పారిపోయాడు. ఆమె అవమాన భారంతో ఇంట్లో ఉన్న పురుగు మందు తాగింది, అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను కుటుంబ సభ్యులు వెంటనే మణుగూరు ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఆమె మంగళవారం మృతిచెందింది. ఆమె భర్త సోదరుల ఫిర్యాదుతో కేసును ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన


బూర్గంపహాడ్ (భద్రాచలం): నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ పరితోజ్ పంకజ్

బూర్గంపహాడ్ (భద్రాచలం), సెప్టెంబర్ 10: భద్రాచలం వద్ద గోదావరిలో వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా శాఖల అధికారుల సహకారంతో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్) పరితోజ్ పంకజ్ చెప్పారు. భద్రాచలం గోదావరి కరకట్ట వద్ద నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున కరకట్ట పైకి ఎవరూ రావద్దని కోరారు. ప్రధానంగా రాత్రి వేళల్లో కరకట్ట పైకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

**అప్రమత్తంగా ఉండాలి**

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 10: గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సీఐ సతీష్‌కుమార్ కోరారు. వారితో ఆయన పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సమావేశమయ్యారు. కమిటీలు తప్పనిసరిగా పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. సింగరేణి సహకారంతో లైట్లు, కొండాయిగూడెం వద్ద క్రేన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాయిగూడెం, కమలాపురం తదితర ఏరియాల్లో నిమజ్జనం చేయొద్దని హెచ్చరించారు.

**ఇల్లెందులోనే నిమజ్జనం చేయాలి**

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 10: వినాయక విగ్రహాలను ఇల్లెందులోనే నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని చీమలపాడు వెళ్లే రహదారి ఆట్ నెంబర్ చెరువును మంగళవారం సందర్శించారు. ఆట్ నెంబర్ చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని అధికారులతో చెప్పారు.

## 3,116 అప్పాలతో పూజలు

పాల్వంచ, సెప్టెంబర్ 10: స్థానిక వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం 200 మంది మహిళా భక్తులు 3,116 అప్పాలను తయారుచేసి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. ఆంజనేయ స్వామికి మాలాలంకరణ, నైవేద్య ప్రసాదంతో వేద పండితులు నానీశర్మ పూజలు చేశారు.

## మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీలో విచారణ


పీహెచ్‌సీలో విచారణ చేస్తున్న వైద్యశాఖ అధికారులు

సారపాక, సెప్టెంబర్ 10: మండలంలోని మోరంపల్లిబంజర పీహెచ్‌సీ వైద్యురాలు, హెచ్‌ఈవో వేధిస్తున్నారని ఆరోపిస్తూ అక్కడి ఆశా వర్కర్లు గత నెల 29న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. దీనిపై కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్యాధికారులు మంగళవారం పీహెచ్‌సీకి వచ్చి విచారణ చేపట్టారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వైద్యురాలు, హెచ్‌ఈవో సమక్షంలోనే ఆశా వర్కర్లను విచారించారు. నివేదికను డీఎంహెచ్‌వోకు పంపుతామని విచారణ అధికారులు తెలిపారు.

### పోషణ మాసోత్సవం

అన్నపురెడ్డిపల్లి/టేకులపల్లి/కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 10: మండలంలోని రాజాపురం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసోత్సవాన్ని సీడీపీవో సలోమీ నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సూపర్‌వైజర్ అరుణ పాల్గొన్నారు. టేకులపల్లి మండలం టేకులపల్లి, బొమ్మనపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన కార్యక్రమంలో సీడీపీవో కెఎం.తార, సూపర్‌వైజర్లు అనురాధ, యశోద, స్కూల్ హెచ్‌ఎం జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్ బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ అంబుల వేణు, సూపర్‌వైజర్ శారద, టీచర్లు శేషుకుమారి, సుభద్ర, ఆయా రమణమ్మ పాల్గొన్నారు.

### వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 10: మండలంలోని అబ్బుగూడెంలో మంగళవారం వైద్య శిబిరాన్ని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. గ్రామంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే చేపట్టారు.

### రామయ్యకు నిత్య కల్యాణం

బూర్గంపహాడ్ (భద్రాచలం), సెప్టెంబర్ 10: భద్రాద్రి రామయ్యకు అర్చకులు మంగళవారం దేవస్థానం ప్రాంగణంలోని బేడ మండపంలో నిత్య కల్యాణం నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

### పంటల పరిశీలన

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10: మండలంలోని సింగబూపాలెం, బేతంపూడి, జామ్లా తండాల్లో సుజాతనగర్ మండల వ్యవసాయ అధికారి నర్మద మంగళవారం పర్యటించారు. పంట నష్టాన్ని అంచనా వేశారు.

### ఏరియా స్పోర్ట్స్ కమిటీ ఎంపిక

రామవరం, సెప్టెంబర్ 10: సింగరేణి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపికైంది. కో-ఆర్డినేటర్‌గా రాంబాబు, జనరల్ కెప్టెన్‌గా నాగమోహన్ నియమితులయ్యారు.

### సింగభూపాలెం ప్రాజెక్ట్ సందర్శన

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10: మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టును టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు మంగళవారం సందర్శించారు. దీనిని పర్యాటక ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నారు. భద్రం, మడిపల్లి శ్రీనివాస్, నాగార్జున, లింగం పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గ్యాస్ ఏజెన్సీ తనిఖీ

చంద్రుగొండ, సెప్టెంబర్ 10: స్థానిక హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీని సివిల్ సప్లయ్ ఆర్‌ఐ వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీ చేశాడు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

### తూము లీకేజీని పరిశీలించిన ఎమ్మెల్యే

జూలూరుపాడు, సెప్టెంబర్ 10: మండలంలోని గుండెపుడి గ్రామ సమీపంలోగల మేడికుంట చెరువు తూము వద్ద లీకేజీని, మరమ్మతు పనులను ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ మంగళవారం పరిశీలించారు. చెరువు కట్ట మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపాలని ఇరిగేషన్ అధికారులతో చెప్పారు.

### ఎయిడ్స్ నివారణపై కళాజాత ప్రదర్శన

పాల్వంచ, సెప్టెంబర్ 10: జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ పర్యవేక్షణలో కళజాత బృందం మంగళవారం స్థానిక నటరాజ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇచ్చింది. హెచ్‌ఐవీ/ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించింది.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 10: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. నాయకులు మండల రాము, పోటు రవి, తాటి భిక్షం, చుక్క నాగరాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### 101 కేజీల లడ్డూ సమర్పణ

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 10: మండలంలోని సుభాష్‌నగర్ కోదండ రామాలయంలో వినాయకుడికి శ్రీమన్నారాయణ భక్త బృందం మంగళవారం 101 కేజీల లడ్డూను సమర్పించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా తాపేశ్వరం నుంచి దీనిని తెప్పించినట్లు భక్త బృందం కమిటీ సభ్యులు అరుణ, రవీందర్, వెంకట్‌రెడ్డి, ఆళ్ళ నాగేశ్వరరావు తెలిపారు.